## నేడు పట్టణంలో మంత్రి ఎన్నికల ప్రచారం

వనపర్తి, నవంబర్ 1 : వనపర్తి పట్టణంలోని పలు వార్డుల్లో గురువారం నిర్వహించే ఎన్నికల ప్రచారంలో మంత్రి నిరంజన్‌రెడ్డి పాల్గొనున్నట్లు బుధవారం ప్రకటనలో బీఆర్‌ఎస్ పట్టణ అధ్యక్షుడు పలుస రమేశ్‌గౌడ్ తెలిపారు. ఉదయం 9:30 గంటలకు పట్టణ కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా మొదలుకొని బస్సుడిపో రోడ్డు, కొత్తబస్టాండ్, రామాలయం వీధి రోడ్డు, మర్రికుంట వరకు మంత్రి నిరంజన్‌రెడ్డి, బీఆర్‌ఎస్ పట్టణ పార్టీ ఆధ్వర్యంలో పెద్దఎత్తున ఎన్నికల ప్రచారం నిర్వహించనున్నట్లు తెలిపారు. కార్యక్రమానికి పట్టణ బీఆర్‌ఎస్ నాయకులు, జిల్లా బాధ్యులు, పట్టణ బాధ్యులు, వార్డు కౌన్సిలర్లు, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, రైతు బంధు సమితి సభ్యులు, వక్ఫ్ కమిటీ సభ్యులు, వర్తక సంఘం సభ్యులు, బీఆర్‌ఎస్ అనుబంధమైన సంఘాల నాయకులు, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ, మహిళ, యువత, ఉద్యమకారులు, కళాకారులు, వార్డు అధ్యక్షులు పెద్ద ఎత్తున పాల్గొన్ని విజయవంతం చేయాలని కోరారు.

## స్వేచ్ఛగా ఓటుహక్కు వినియోగించుకోవాలి



ఖిల్లా ఘణపురంలో ఫ్లాగ్ మార్చ్ నిర్వహిస్తున్న కేంద్రసాయుధ బలగాలు, పోలీస్ సిబ్బంది

ఖిల్లాఘణపురం, నవంబర్ 1: ప్రజలు స్వేచ్ఛగా ఓటుహక్కును వినియో గించుకోవాలని ఎస్సై శ్రీహరి ప్రజలకు సూచించారు. బుధవారం మండల కేంద్రంలో పోలీసులు, కేంద్ర సాయుధ బలగాలతో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో ప్రశాంత వా తావరణంలో నిర్వహించేందుకు, ప్రజల్లో ఆత్మ విశ్వాసాన్ని పెంపొందించేందుకు ఫ్లాగ్ మార్చ్ నిర్వహిస్తున్నామన్నారు. ప్రజలకు ఇబ్బందులకు గురికాకుండా ధైర్యంగా ఓటుహక్కును వినియోగించుకోవాలని సూచించారు. ఎన్నికల సమ యంలో కేంద్ర బలగాలు పోలీసులతో కలిసి విధులు నిర్వహిస్తారన్నారు. కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, కేంద్ర సాయుధ బలగాలు పాల్గొన్నారు.

# కేడీ 'ఆరు'

## ఆహ్లాదపర్చుతున్న పార్కులు

- వనపర్తిలో పార్కుల పునరుద్ధరణ
- రూ.కోటితో సుందరీకరణ పనులు
- ఓపెన్ జిమ్‌ల, ఆట వస్తువుల ఏర్పాటు
- పచ్చందాన్ని పంచుతున్న లోగిళ్లు
- మంత్రి నిరంజన్‌రెడ్డి చొరవతో పనులు

వనపర్తి, అక్టోబర్ 31 : జిల్లా కేంద్రం లోని 32వ వార్డులోని కేడీ ఆర్ నగర్‌లో వనపర్తి సంస్థానదీశులు రాజారామేశ్వర్‌రావు వేసిన లేవుట్ ద్వారా ఆరు పార్కులకు స్థలం కేటాయించారు. అయితే గతపాలకు నిర్లక్ష్యం కారణంగా పార్కుల కు ప్రహరీలు లేక అన్యాక్రాంతానికి గురయ్యాయి. మంత్రి నిరంజన్‌రెడ్డి చొరవతో మున్సిపల్, పంచాయతీరాజ్ నిధులతో ఆరు పార్కులను ఆధునీకరించడంతో పాటు ఓపెన్ జిమ్‌లను ఏర్పాటు చేశారు.

### పార్కుల పునరుద్ధరణ

పట్టణంలోని ఏ ప్రాంతంలోని లేని విధంగా ఆనాటి రాజారామేశ్వర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన లేవుట్ ప్రకారం కేడీఆర్ నగర్‌లోని ప్రతి వాడకు ఆహ్లాదం పంచేందుకు పార్కుల స్థలాలను కేటాయించారు. కాలక్రమేణా గత పాలకుల నిర్లక్ష్యం కారణంగా పార్కుల మనుగడలేకుండాపోయింది. రాష్ట్రం ఏర్పాటు, వనపర్తి ఎమ్మెల్యే నిరంజన్‌రెడ్డి గెలుపు, మంత్రిగా అయ్యాక, తొలిసారి బీఆర్‌ఎస్ ప్రభుత్వ హయాంలో మున్సిపాలిటీ కొత్త పాలక వర్గంతో మంత్రి నిరంజన్‌రెడ్డి సహకారంతో పట్టణాభివృద్ధికి నిధుల వరదను పారించారు. దీంతో కేడీఆర్‌నగర్‌లో రూ. కోటితో ఏనుగుల బొంద, స్మృతి వనం, కేడీఆర్ హనుమాన్ టెంపుల్ ఎదురుగా, ప్రభుత్వ పాఠశాల ఎదురుగా, పొల్కంపల్లి ఇంటి ఎదురుగా, శిశుమందిర్ పాఠశాల ఏదురుగా ఉన్న ఆరు పార్కులను ఆధునీకరించారు.

### ఆహ్లాదకరమైన వాతావరణం..

అన్యాక్రాంతమవుతున్న పార్కులను మంత్రి నిరంజన్‌రెడ్డి సహకారంతో కౌన్సిలర్ నాగన్న ఆరు పార్కులను ఆహ్లాదకరంగా తీర్చిదిద్దారు. తెలంగాణ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ప్రకృతి వనాలుగా, క్రీడా ప్రాంగణాల కింద పా ర్కుల్లో అందమైన మొక్కలు, వాకింగ్ చేసుకోవడానికి వాకింగ్ ట్రాక్‌లు, కూర్చోడానికి సిమెంట్ బెంచీలు, చిన్న పిల్లలు ఆడుకోవడానికి ఊయల తదితర వస్తువులను అందుబాటులో ఉంచారు. వాకింగ్‌తోపాటు వ్యాయామం చేసుకోవడానికి ఓపెన్ జిమ్‌లను ఏర్పాటు చేశారు.



కేడీఆర్ నగర్‌లోని పార్కులో సేద తీరుతున్న ప్రజలు

### మంత్రి చొరవతో పార్కులకు జీవం



వనపర్తి పట్టణంలోని కృష్ణదేవరాయ నగర్‌లో గతంలో పార్కు స్థలాలను ఎవరూ కూడా పట్టించుకున్న పాపనపోలేదు. దీంతో ఆ స్థలాలు చెత్తాచెదారానికి నిలయాలుగా మారాయి. బీఆర్‌ఎస్ ప్రభుత్వం ప్రకృతివనాలు, క్రీడా ప్రాంగణాలు తీర్చిదిద్దడంతో అవి ఇప్పుడు కాలనీకి ఆహ్లాదాన్నిస్తున్నాయి. ఈ వీధిలో ఉన్న చిన్నా, పెద్ద తేడా లేకుండా అందరూ ఉదయం, సాయంత్రం ఇక్కడ కొంత సేపు సేదతీరుతున్నారు. మంత్రి చొరవతో పార్కులు జీవం పోసుకున్నాయి.

**-మల్లికార్జున్, రిటైర్డ్ టీచర్, కేడీఆర్‌నగర్, వనపర్తి**

**NOTICE**

**IN THE COURT OF THE JUNIOR CIVIL JUDGE AT: ATMAKUR**
**O.S.No.388 of 2022**

Between:-
**State Bank of India (ADB), Atmakuru Branch, Rep. by its Branch Manager.**
**...Petitioner/Plaintiff**
**AND**
**M/s G.M.Traders, Rep. by its Proprietor, Mohd. Zaheeruddin**
**...Respondent/Defendants**

**To,**
**M/s G.M. Traders, Rep. by its Prop: Mohd. Zheeruddin S/o Mohd.Fasiuddin, Age: 53 years, Occ: Business, # D.No.17-140, Shivaji nagar, Atmakur Town, Wanaparthy District-509131, R/o H.No.13-82/B, R.K. Colony, Atmakur Village & Mandal, Wanaparthy District - 509 131, PAN No.ALJPJ8217G, Cell: 9949 004575.**

Please take notice that the above Plaintiff has filed a suit against you for recovery of Rs.**4,07,738-00** with costs and the said case is posted to **21-11-2023** for your appearance.

If you fail to appear on **21-11-2023** at **10:30 A.M.** in the said court, you will be set ex-parte and the matter will be decided in your absence.

**(BY ORDER OF THE COURT)**

**V.VIGNANESHWARA SHARMA** B.Sc., LL.B.,
Advocate, Office: H.No.7-5-24, Road No.1/B, Venkateshwara Colony,
Mahabubnagar. Cell No.9440295065

## ఘనంగా మహనీయుల జయంతి వేడుకలు



పాలిటెక్నిక్ కళాశాల ఆవరణంలో నివాళులర్పిస్తున్న నేతలు

వనపర్తి టౌన్, నవంబర్ 1: కవులు వట్టికోట అల్వార్‌స్వామి, గూడ అంజయ్య జయంతి వేడుకలను ఉద్యోగ, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో నేతలు ఘనంగా నిర్వహించారు. పాలిటెక్నిక్ కళాశాల ప్రాంగణంలో అల్వార్ స్వామి, గూడ అంజయ్య చిత్రపటాలకు పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జేఏసీ నాయకులు రాజారాం ప్రకాశ్ మాట్లాడుతూ తన సాహిత్యం ద్వారా ప్రజల కోసం వారు పనిచేశారని, వెట్టిచారికి వ్యవస్థ, దొరలకు వ్యతిరేకంగా, భద్రం కొడుకో జర పైలం కొడుకో అంటూ, నేను రాను బిడ్డో సర్కారు దవాఖానకు, లచ్చురో లచ్చన్న అంటూ ఎన్నో పాటలు రాసి సమాజం కోసం వినిపించారన్నారు. నేటి యువత వారు చూపిన బాటలోనే పయనించాలని సూచించారు. కార్యక్రమంలో కవి పండితులు గిరిరాజాచారి, మండ్ల దేవన్ననాయుడు, బాలస్వామి, వెంకటస్వామి, బండలయ్య, బాలేమియా, కృష్ణయ్య తదితరులు ఉన్నారు.

## ఉరేసుకొని వ్యక్తి ఆత్మహత్య

గోపాల్‌పేట, నవంబర్ 1 : ఉరేసుకొని వ్యక్తి ఆత్మహత్యకు పాల్పడిన ఘటన రేవల్లి మండలకేంద్రంలో చోటు చేసుకున్నది. ఎస్సై శివకుమార్ కథనం మేరకు రేవల్లి మండలకేంద్రానికి చెందిన ఎద్దుల లక్ష్మయ్య (53) వ్యవసాయం చేస్తూ జీవనం సాగించేవాడు. కుటంబ సమస్యలు, ఆర్థిక ఇబ్బందులతో మనస్థాపానికి గుర్త్రై బుధవారం తన పొలం వద్ద చెట్టుకు ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. గమనించిన పక్క పొలాల రైతులు కుటుంబ సభ్యులు, పోలీసులకు సమాచారం అందించారు. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు పంచనామా నిర్వహించారు. మృతుడి కూతురు ముత్యాలమ్మ ఫిర్యాదు మేరకు కేసునమోదు చేసి మృతదేహాన్ని పోస్టుమార్టం చేయించి కుటుంబ సభ్యులకు అప్పగించినట్లు ఎస్సై తెలిపారు. మృతుడికి భార్య చంద్రకళ, ఇద్దరు కూతుళ్లు, కొడుకు ఉన్నాడు.

**నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్**

**PLOT FOR SALE**

★ ధమాకా తగ్గింపు ప్రతి ప్లాట్‌పై ' 1 ' లక్ష రూపాయలు మరియు 5 గ్రాముల బంగారం ఉచిత బహుమతి. ఇట్టి అవకాశం ఈ నవరాత్రులు మొదలు దీపావళి వరకు మాత్రమే. కొత్త కలెక్టరేట్ దగ్గర, అమిస్తాపూర్, మహబూబ్‌నగర్. త్వరపడండి.
**Cont. 7799955358, 7799955357**
**NT-MBNR**

**BUSINESS OFFER**

★ప్లాస్టిక్ కవర్లకు ప్రత్యామ్నాయం, పర్యావరణానికి అనుకూలం. 100% ఆర్గానిక్ విలువలతో తయారవుతున్న *బయోడిగ్రేడబుల్* కవర్లను మార్కెటింగ్ చేయుటకు డిస్ట్రిబ్యూటర్లు, డీలర్లు మరియు మార్కెటింగ్ సిబ్బంది కావలెను. సంప్రదించండి: 9848211153, 9490786468.
**NT-320324-All**

**WANTED**

★రామకృష్ణ గ్రూప్ (TS & AP No. 1) Hyd., VJA. శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల సేవకు ఇంటి/వంట పని, బేబీకేర్ కొరకు వర్కర్లు (M/F) కావలెను. భో+వ+జీతం: 15-21 వేలు. ఏజెంట్లకు కమీషన్: 5,000/-. Ph: 9281452833, 6281208600.
**NT-320535**

**PLOT FOR SALE**

★కల్వకుర్తి నుండి జెడ్చర్ల హైవే ఫేసింగ్ ఉరుకొండ మండల్ గేట్ దగ్గర DTCP లేఅవుట్‌లో అన్ని డెవలప్‌మెంట్‌లతో ప్లాట్లు కలవు. Ph: 9603444402, 9966087871.
**NT-310400**

**ప్రకటన**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

To Book your Classified
4 lines Advt
Rs. 200/-
Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777794

**SAI KRISHNA COLLEGE OF MBA & MCA**
METPALLY, WANAPARTHY DIST. PIN CODE - 509103
(APPROVED BY AICTE & AFFILIATED TO PALAMURU UNIVERSITY)

**Institutional Spot Admission 2023-2024**

Spot Admissions will be Conducted at the College Premises on **02-11-2023** for the left. Over **Vacancies (02)** as per the guidelines of Convener **TSICET-2023.** Candidates with or without ICET-2023 can submit the filled in Application on or before **04-11-2023** along with Original Certificates.

**Contact: 800 800 2715 / 800 800 4095**
E-Mail: skpgcwnp@gmail.com

**JAYAPRAKASH NARAYAN COLLEGE OF ENGINEERING**
Dharmapur, Mahabubnagar (ICET Code : JPNE) Web : www.jpnce.ac.in

**TSICET - 2023 - MBA & MCA SPOT ADMISSIONS ON 04-11-2023** will be conducted for the left over vacancies as per the guidelines of Convenor, TSICET - 2023 (Admns). Tuition Fee for MBA Rs.45,000/- and for MCA Rs. 27,000/- plus Admn & Univ. Fee Rs.5,500/-

**For further details Contact :8886680025/12**
Date:01-11-2023 **PRINCIPAL**

**VIVEKANANDA COLLEGE OF COMPUTER SCIENCES (VKSD)**
Approved by AICTE, Recognized by Govt. of T.S. Affiliated to Palamuru University
Shadnagar, Ranga Reddy (Dist) PIN: 509216.
Tel: 9866958815, 9866957188. Email : vksd.pu@gmail.com

**NOTIFICATION FOR ADMSSIONS INTO MBA SPOT ADMISSION AND CATEGORY " B " SEATS 2023-24**

Applications are available in the college office on all working days **from 9.00 AM to 5.00 PM** the last date for the submission of filled application is **04-11-2023** along with Original certificates **Tution fee is RS.30,000/-**

**Sd/- PRINCIPAL**